చిరునవ్వును పలికించే స్వరకల్పన లెన్నెన్నో

హృ దయాలను ఒలికించే  మృ దుచిత్రణ లెన్నెన్నో

శిలలాగా పడివున్న తెలవారని బ్రతుకైనా

అగుపించక ఎగిసిపడే ఆ స్పందనలెన్నెన్నో

ఆ కంఠం ఏదైనా ఆపాఠం చేదైనా

రస హృ దిలో రవళించే శిశు భావనలెన్నెన్నో

ఏకాంతం ఒడిలోన ఏదో ఆలజడిలోన

నయనాలు సమర్పించే ప్రియభాష ణ లెన్నెన్నో

మునుముందుకు పోలేక క్షణ మైన నిలువలేక

కెరటాలై ఘోషించే చిరువేదనలెన్నెన్నో

మాటే విషమైనా ఆమనిషే వెగటైనా

కసిమాటున సాగించే కరచాలనలెన్నెన్నో

వికసించిన ప్రతి కుసుమం ప్రకటించదు తన హృ దయం

అరుదైన 'సినారే' పఇ ఆరాధనలెన్నెన్నో